## కామెడీ కథ

### "ఏమండోయ్! మిమ్మల్నే వింటున్నారా?"

''ఎవర్తే నన్నేనా! ఏమిటో చె)కుండానే! ఏం విని ఏడవమంటావే?''

''అలాగే చె) ఏడుస్తా కానీ, ము దీ ఊరగాయజాడీలన్నీ అటకెక్కించా లండీ కాస్త ఇటు రండీ!''

''నాది మడి బట్ట కాదు కదే! నేనెలా ఊరగాయ జాడీలు అటకెక్కిం ఏడిసేది?''

''నూతి దగ్గరక వెళ్లి రెండు బకెట్లు నీళ్ళు గుమ్మరించుకురండ ' వెంకటరత్నమ్మగారు వంటింట్లోంచే సా న్లోకి వినబడేంత గట్టిగా చెప్పింది.

రించి వంటింట్లోకి వెళ్లిపోయారు.

పన్నెండేళ్ల బుచ్చి నవ్వుకుంటూ అక్కడినించి వెళ్లిపోయింది.

మొన్నటివరకూ పాతకాలం నాటి నల్లటి గుండ ల్లోనే ఊరగాయలన్నీ పెట్టుకునేవారు. నూనె పీల్చి వేస్తాయని కొత్త గుండల్లో ఊరగాయ పెట్టరు.

# ఊరగాయ జాడీ

''నీ మాట బంగ ంగాను ఆ మాట ముందే చెప్పి ఏడవచ్చుగదే!' సావిట్లో కుర్చీలో కూర్చున్న హనుమం రావుగారు నూతివైపు అడు గులేశారు.

''ఏమిటో! ఎన్నా ్ళ ఈయనతో కాపురం చేసినా మాటకు మ ందు ఏడవడం ఏమిటో అర్థమై ఏడవడం లేదు ' అంతలో ఆవిడ మాట ఆవిడకే గుర్తుకొచ్చి-

''అయ్యో రాతా! యన ఏడవడం నా వెంట పడినట్టుంది'' నాలిక ి చుకుని నేలమీద చతికిల బడింది.

''ఈ మడీ దడీ ఏ ంటో! రోజు రోజుకీ దీని చాదస్తం మరీ పెరిగిపో ంది'' హనుమంతరావు గారు నూతిలోంచి రెం ు బకెట్ల నీళ్ళు తోడుకుని తల మీద గుమ్మరిం కున్నారు. అంగవస్త్రం గట్టిగా పిండి దానితోనే ళ్ళంతా తుడుచుకున్నారు.

అంతలో పనిపిల్ల ు చ్చి అక్కడకు వచ్చింది. ఆయనది నున్నటి గుం అయినా జానెడు పిలక. ఆ పిలక చూసి బుచ్చి యన్ని ఓ ఆట పట్టిస్తూ ఉంటుంది.

''మీ పిలక బాగా డిసిందో లేదో! రెండు బొక్కెల్ల నీరు తో పొయ్యమన్నారేటి!'' అంటూ బుచ్చి ఆయన దగ్గరగా వెళ్లబోయింది.

''పో! పో! దూరం దూరం!'' అంటూ ఆయన పిలక మరోసా ఝాడించి ముడివేసు కుంటూ వంటింటివైపు డుగులేశారు.

''అయ్యా! తడి ప చె ఆరేయాలా! ఈడే ఉంచమంటారా?'' ఈ ారి బుచ్చి మాటలకు మరింత కోపం వచ్చిన యన వెనక్కి వచ్చి బెది

వెంకటరత్నమ్మగారి కోడలు ఊరగాయలు పెట్టుకోవడానికి జాడీలు కొని ఇచ్చింది. పైగా ఆ జాడీలు పెట్టుకోవడానికి ఓ అలమారు కూడా వంటింట్లో కట్టించింది. మొదట్లో వెంకటరత్న మ్మగారికి జాడీల్లో ఊరగాయలు పెట్టుకోవడం ఇష్టం లేదు. రానురాను కొత్త అలవాటే పాతై బాగానే అనిపించింది. ఇప్పుడావిడ కళ్లకి ఆ జాడీలు అల మారులో సర్దిన బుట్టబొమ్మల్లా అనిపిస్తున్నాయి.

''ఇదేమిటి, ఈ జాడీలన్నీ మళ్లీ ఈ నేలమీద ఇలా పెట్టి ఏడిసావేమిటే'' ఆయన ఆశ్చర్యంగా అడిగాడు.

''మన వెంకటాచలంగారి అమ్మాయి పెళ్లి కదండీ! మనిల్లే విడిదిట. వచ్చిన చుట్టాలంతా మన మడి ఊరగాయలు తినిపోతారండీ! అందుకే ఈ జాడీలన్నీ ఎవరి కంటా పడకుండా అటకెక్కిం చేద్దామండీ!''

''ఓసి నీ తెలివి కాకులెత్తుకెళ్లా! ఎంతెంత ఆలో చనలే నీవీ! ఇంతకీ ఆ పెళ్లి ఎప్పుడేడిసిందిటా?''

''అవ్వ! అవ్వ! ఎవరేనా వింటే నవ్విపోతా రండీ! శుభమాని వాళ్ళు పెళ్లి చేసుకుంటుంటే ఏడవడాలేమిటండీ? ముందా జాడీలు అటక మీద పెట్టండీ''

''అది సరే కానీ! ముందా జాడీలు నాకందించి ఏడు?'' అంటూనే ఆయన నిచ్చెనెక్కి ఆవిడ అందించిన జాడీలు అందుకుని నిచ్చెన పైకి ఎక్కు తున్నాడు. నిచ్చెన నేల మీద గుంటల్లో ఉన్నా ఆయన బరువుకి, జాడీ బరువుకి నిచ్చెన కదులు తూనే ఉంది.

''గట్టిగా పట్టుకుని ఏడువ్వే! లేకపోతే నేను నేల మీద పడి ఛస్తానే'' ఆయన భయంతో అ ఉన్నాడు.

''గట్టిగానే పట్టుకున్నానండీ. మీ ప్రాణ ప్రాణం అడ్డండీ!'' ఆవిడ సమాధానం చెబు ఉంది. మొత్తం మీద ఆవకాయ, మా మెంతికాయ, తొక్కుడు పచ్చడి, చింత పచ్చడి, ఉసిరికాయ పచ్చడి మొత్తం ఆరు జా అటక మీద పెట్టాడాయన. ఆయాసంతో కి దిగేటప్పుడు నడుం కలుక్కుమని ఆయన కె న్నాడు. ఆ అరుపునకు ఆవిడ గుండె జా మెల్లిగా ఆయన చెయ్యి పట్టి నడిపించి హాల్లో మంచం మీద కూర్చోపెట్టింది.

''అయ్యో! నడుం విరిగి ఏడిసినట్టుం ఆయన బాధతో మూలిగాడు.

''నడ్డే కదండీ! కాస్త ఓర్పు పట్టండీ! జాడీ గలేదు కదండీ! కాస్త సున్నం, బెల్లం పట్టువేస్తే సర్దుకుంటుంది లెండీ''

ఆవిడ వంటింట్లోకి వెళ్లి ఓ గిన్నెలో సున్నం బెల్లం వేసి బాగా నూరింది. కాస్త నూనె వేసి మ సారి చూపుడువేలితో పాకంలా కలిపింది. ద తెచ్చి ఆయన వీపు మీద పట్టువేసింది.

''ఆహా! కాస్త గట్టిగా రాసి ఏడవ్వే...'' ఆయ బాధగా అడిగాడు.

''అలాగే రాసి ఏడుస్తాలెండీ'' ఆవిడ ఆయ వీపుమీద ఎడం చేత్తో గట్టిగా నొక్కి కుడిచే మరింత గట్టిగా రాసింది.

''అమ్మా! కూసంత ఊరగాయ పెడతారను కున్నా! అంతా అటకెక్కించేసారేంటి?'' అప్పు అక్కడకు వచ్చిన బుచ్చి అడిగింది.

''ఇదిగో బుచ్చీ! నువ్వెక్కడికి పోతావ్! ఊర గాయ ఎక్కడికి పోతుందే! ఈ మాటు అట నించి దింపినప్పుడు పెడతాలే!''అంది వెంకట త్నమ్మగారు.

''అయ్య నడ్డి నే పడతానమ్మా! మీరెల్లి ప చూసుకోండి'' అంది నవ్వుతూ బుచ్చి.

''ఓసి నీ మొగుడు నిన్నెత్తుకెళ్లా! పోతా లేదా?'' ఆయన మంచం మీంచి లేవబోయాడు. మళ్లీ నడ్డి కలుక్కుమనడంతో తిరిగి మంచం మీ వాలాడు.

బుచ్చి పకపకా నవ్వుతూ అక్కడి నించి పరు త్తింది. రెండవనాటికి ఆయన మామూలుగా లే తిరగగలిగాడు.

తరచు స్నానాలు, తడి బట్టలు, నీళ్లలో తిర డంతో వెంకటరత్నమ్మగారి పాదాలు, వేళ్ళు పు పడి ఉన్నాయి. ఆరోజు ఆవిడ పాదాలు మరిం బిగపట్టి నడవలేక నడుస్తోంది.

''అదేమిటే? అలా అడుగలు ఎత్తెత్తివేస్తున్నా మిటే! ఆయన మాటల్లో ఆతృత తొంగిచూ

సింది.

''ఏముందీ? ళ్ళూ, వేళ్ళూ మంటలు. రోజా న్న రోగమే కదండీ!'' ఆవిడ కళ్ల , నీళ్ళు తిరి గాయి. ఆయన చూ కుండా పమిట కొంగుతో కళ్ళు తుడు కుంది.

''ఏ స్నానాలు. మ లు, చాదస్తాలు మండి పోనూ! ఈ తడి బట్ట గోల వదలవే. అబ్బాయి చెప్పినట్లు చెప్పొద్దే ప్పి కాస్త వదలమనీ! ఈ జన్మకి వస్తు మా వే! ఏదీ ఇటురా చూస్తామా!'' అన డు ఆయన ఏమాట జారి మిశ్రితమై స్వరంతో.


ఆవిడ కుంటూ గా దగ్గరకు రాగానే ఆవిడ చెయ్యి ట్టి మంచం మీద. చూసే కూర్చోపెట్ట కున్నాడు. ఆమె పాదాలు పట్టి చూసా . రెండు పాదాలు పుళ్ళుపడి రక్తం చి మ్ముతున్నాయి. వేళ్ల మూలే ముట్టుకుంటే తుల్లోకి ఊడొచ్చేట్టు న్నాయి. పైగా వేళ్లకున్న వెండి మట్టెలు ఆ పుళ్లలో ఇరుక్కుపోయి ఉన్నా . ఆమె వద్దని మొత్తుకుం టున్నా ఆయన వినిపి చుకోకుండా ఆ మట్టెలు తీసి పక్కన పెట్టాడ కారే రక్తాన్ని దూదితో తుడిచి సబ్బ కట్టాడు.

''వైరాగ్యమలది! లా వెడతాయో రోజులు' అనుకున డు మనసులో. ఆయన గుండెలో క్కడో కలుక్కు మంది. చెమర్చిన కళ్ల భుజం మీది తుండులో తుడుచుక న్నాడు.

''ఓసి మొండిదా ? ఇంత నొప్పి ఎలా భరిస్తు న్నవే?'' అంటూనే ఆయన వంటిం ట్లోకి వెళ్లి సున్నం నీళ్ళు, కొబ్బరినూనె కలిపి బాగా రంగరించి నవనీతం తయా రుచేసి పట్టుకొచ్చాడు.

''నా కాళ్లకి మీరు గాయ డమేమిటండీ! నేనే ం కుంటానండీ'' ఆమె ఎంత చెప్పినా వినకుండా మె పాదాలకి, వేళ్లకి బాగా పట్టించాడు. ఆ బాధకి కాస్త ఉపశమనం కలి నట్లయింది. ఆమెను బలవంతం పడుకోబె ట్టాడు. వత్తుల స్టౌ అంటించి కాఫీ పెట్టి ఆమెకు ఇచ్చాడు. ఆ యన ఇంటికెదురుగా ఉన్న పినతల్లి గారింట్లో భ జనం చేసి వచ్చాడు.

''అన్నట్లు కోడ నీ కాళ్ల పగుళ్లకి ఆయింట్ మెంట్ కొనిపించిం కదే!'' ఆయనకు చటు క్కున గుర్తుకు వచ్చిం . అలమారు తీసి ఆయిం






ట్మెంట్ ఆవిడ పాదా లకి, వేళ్లకి బాగా రాసాడు. కాళ్ల మంటలు కాస్త తగ్గ డంతో ఆవిడకు నిద్ర పట్టింది. మరునాడు తెల్లా రకుండా ఆవిడ లేచి కూర్చుంది.

''ఈ పూట నీకు మడి దడి వద్దు. అత్తెసరి నే పడేస్తానుండు'' ఆయన ఎంత చెప్పినా ఆవిడ విన లేదు. రెండు చెంబుల వేన్నీళ్ళు గుమ్మరించుకుని ఆరేసిన పట్టు చీరతో వంట చేసింది. భోజనాలయ్యాక ఆవిడ వచ్చి సావిట్లో బల్లమీద కూర్చుంది. దానికి మడి బల్లనే పేరు.

ఆయన కోడలు కొనిచ్చిన హవాయి చెప్పులు పట్టుకొచ్చి ఆవిడ కాళ్ల ముందు పెట్టాడు.

''ఇదేమిటండీ!'' ఆవిడ ఆశ్చర్యంగా అ గింది.

''కాళ్ళు పుళ్ళు పడకుండా నీ కోడలు చెప్పులే సుకు తిరగమందిగా! ఇవి మడికి కూడా పనికి వ యిట. వేసుకో'' ఆయన బలవంతం చేశాడు.

''అమ్మో! ఈ చెప్పులేసుకుని నేను నడవ నండీ?'' అంది భయంగా.

ఆయనే ఆవిడ కాళ్లకి చెప్పులెక్కించబో యాడు. ఇక తప్పదనుకున్న ఆవిడ బ ది గింది. కాళ్లకి చెప్పులు తొడుక్కో డానికి ప్రయత్నించింది. ఆవిడకు సరిగా చేత కాకపోతే ఆయన సహాయం చేశాడు. మొత్తం మీద చెప్పులు కాళ్లకి వేసుకోగ గింది.

''నడం..నడం..'' అంటూ ఆయన తొందర పెడితే ఆవిడ చిన్నపిల్లలా తప్ప టడుగులు వేసింది. ఆయన చప్పట్లు కొట్టాడు.

''అబ్బో పట్నం మనిషిలా ఉన్నావే?'' ఆయన ముసిముసి నవ్వులకు ఆవిడ పూచిన తంగేడ యింది. ఆవిడ చెవి కమ్మల కాంతులు ఆవి చెక్కిళ్ల మీద గంతులేసాయి.

పట్నంలో చదువుకుంటున్న ఘనశ్యామ్ రెండురోజుల సెలవుకి ఇంటికొచ్చాడు.

ఆరోజు హనుమంతరావుగారు పొరుగూరు వెళ్లారు. రాత్రికి కాని ఇంటికి రారు. ఘనశ్యామ్ ఉల్లిపాయ పకోడీలు చేయమని తల్లిని బతిమ లాడు. కొడుకు కొని తెచ్చిన ఉల్లిపాయలతో

డా. వాసా ప్రభావతి

డీలు చేసింది. తల్లిని ... ాడా తినమని కొడుకు ఎంత బతిమాలినా ఆవిడ వినలేదు.

''నీ తండ్రికి లేని ... మలు నాకెందుకురా?'' అంది. మిగిలిన పకోడీల తండ్రి కంట బడకుండా అతను గదిలో దాచుకున ...డు. ఆవిడ ఉల్లి తరిగిన కత్తిపీటని పీచుతో మట్టి ...ట్టి తోమింది. ఆ నూనె పెంటలో పారబోసింది ఉల్లితుక్కు పెంటలో కాక మండే పొయ్యిలో ...సింది. పకోడీలు వేసిన చోట శుభ్రంగా కడిగేసిం... ఇంట్లో ఎక్కడా పకోడీలు వండిన జాడలేకు... డా చేసింది. అంతలో హనుమంతరావుగారు క... రుద్రుడిలా మండిపడుతూ లోపలికి వచ్చారు.

''ఏరా! నీకెన్నిసార్లు ...ప్పినా బుద్ధి లేదురా? ఆ మల్లయ్య కొట్లో ఉల్లిపా...యలు కొని తెస్తావురా? ఏదీ మీ అమ్మ? ఎక్కడ ...డిసిందిరా?'' కొడుకు సమాధానం కోసం ఎదురుచూడకుండానే చెప్పులు విప్పి వంటింటి ...పు వెళ్లాడు. ఉల్లిపాయ పకోడీల వాసనకు ఆయ... ముక్కుపుటాలు ఎగిరాయి. ఆయన కోపం త...ారాస్థాయికి చేరింది.

''నీకు బుద్ధిలేదా? ...గడ్డి తింటున్నావా?'' అంటూ నానా తిట్లు తి...ట్టాడు. కోపం పట్టలేక ఆయన కొట్టడానికి చె...య్యెత్తాడు. అతనిలో ఏదో వివేకపు పొర లాం...ది కదిలి కొట్టలేక చెయ్యి దించుకున్నాడు.

''బుద్ధిలేని దానా? ...డికి తినాలని ఉంటే రెండు రూపాయలు ప...ి బజారులో కొను క్కుని తినవనలేకపో...ావా? ఛీ! ఛీ!'' అంటూ భుజం మీది ...ండువా దులుపుకుంటూ అక్కడనించి ...ిలోకి వెళ్లిపోయాడు.

ఆవిడ అలాగే కాసే... నిలబడిపోయింది. సమాధానమిస్తే ...టాకు మంటలా ఆయన కోపం ... భగ్గుమంటుందని ఆమెకు ...గా తెలుసు. కొడుకు మా...ం తండ్రికంట పడకు...ా తప్పించుకున్నాడు. రెండ...ో జుల వరకూ ఆయన కో...ం చల్లారలేదు. జ్ఞాపకం వ...న ప్పుడల్లా సాధిస్తూనే ఉన్నా...ు. మూడవరోజు కొడుకు ...డు తుంటే అనేక జాగ్ర...లు చెప్పాడు. కారే కన్నీళ్లు ...చు కుంటూ ఘనశ్యామ్ ...డ్రి పాదాలకు నమస్కరించి ...ములు దేరాడు. కొడుకు వెడు...ంటే ఆ తల్లి గుండె చెరువయింది.

ఆరోజు వెంకటచలం ...రింట్లో

...ళ్లి. చుట్టాలంతా ఎక్కడెక్కడి వారు తరలివచ్చారు. విడిది కూడా వీరిల్లే మూలంగా సన్నాయి, ...ాండు మేళాలతో ఆ ఇల్లు కళకళ్లాడింది. భార్యాభర్తలిద్దరు పెళ్లివారితో కలిసి మరింత హడావిడిగా తిరిగారు. వెంకటచలంగారి కుటుంబానికి వీరికి దగ్గర బంధుత్వాలున్నాయి. అందుకే వచ్చిన చుట్టా లందరూ ఇద్దరికీ కావలసిన వారే!

''అదేమిటే మరదలా! మీ ఇంట్లో మడి ఊరగాయలు లేవా ఏమిటి?'' వరసకు పిన్నత్తగారి ఆతురు ఉండబట్టలేక అడిగింది.

''అయ్యో వదినా! ఏం చెప్పను? కుంచెడు ...రంతో ఆవకాయ పెట్టానా? నాలుగు నెలలు తిర ...కుండానే ఓ బద్ద కూడా లేకుండా ఉష్ కాకి అయి ...యిందనుకో!'' వెంకటరత్నమ్మగారు మరింత ...లివిగా సమాధానమిచ్చింది.

''అవునా మరదలా? నీ... ...తి ఆవకాయ రుచి చూసి...

అదృష్టం మాకు లేదన్నమాట'' అం... మరేమీ అనలేక. తెచ్చిపెట్టుకున్న నవ్వుతో ... మెల్లిగా అక్కడ నించి జారుకుంది.

రెండవరోజు రాత్రికే వచ్చిన పెళ్లి వారం... తిరుగు ప్రయాణమయ్యారు.

ఉరుముల వాన తెలిసిన ప్రకృతిలా ఆ ... నిశ్శబ్దమైంది.


''చూసారాండీ! మనం ఊరగాయలు అ... క్కించకపోతే ఈపాటికి జాడీలన్నీ ఖాళీ అయ్యేవండీ!'' అంది వెంకటరత్నమ్మగారు ఊపిరి పీల్చుకుంటూ.

''నీ తెలివి బంగారంగానూ. నీ ప్లాను గట్టి... ఏడిసిందిలే!'' అన్నాడు నవ్వుతూ.

ఆ రాత్రికే వాన ప్రారంభమైంది. వెంకటరత్నమ్మగారి గుండెలు గుభిల్లుమన్నాయి.

## జాక్‌పాట్ కొట్టిన సంఘవి

**సిందూరంలో సంఘవి నటన అందరిప్రశంసలు అందుకుంది. అయితే తెలుగులో ఆమెకు అంతగా అవకాశాలు రాలేదు. ఈమధ్య సంఘవి దశ తిరిగిందనే చెప్పాలి. తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ నటిస్తున్న 'బాబా'లోను, కమల్‌హాసన్, సిమ్రాన్‌లు నటిస్తున్న 'పంచతంత్రం' చిత్రంలోను అవకాశాల్ని అందిపుచ్చుకుంది.**



''ఏమండోయ్! వానండీ! అటకమీద వానపడుతుందండీ. ఊరగాయ జాడీలన్నీ తడిసిపోతాయండీ!'' నిద్రపోతున్న భర్తని కంగారుగా లేపింది.

''మడికట్టుకోవాలిగా! తెల్లారేకా చూసి ఏడుద్దాం లే!'' ఆయన కళ్ళు పూర్తిగా విప్పకుండానే సమాధానమిచ్చాడు.


ఆ రాత్రంతా వానపడుతూనే ఉంది. వెంకటరత్నమ్మగారి కంటికి సరిగా నిద్రలేదు. వెలుగు రాగానే తిరిగి భర్తను పిలిచింది. ఎంత లేపినా ఆయన లేవలేదు. ఆయన వంటిమీద చెయ్యి వేసి చూసి ఆవిడ కెవ్వుమంది.

ఆయన వళ్ళు కాలిపోతోంది. సాధారణంగా ఆయనకు ఆచారిగారే వైద్యం చేస్తారు. ఈసారి ఇంగ్లీషు డాక్టరుకి కబురుపెట్టింది. ఆయన వచ్చి ఆవిడ కంగారు చూసి సూది ఇచ్చి మందులు రాసి వెళ్లాడు.

హనుమంతరావుగారి జ్వరం

తగ్గాలని ఎందరో దేవుళ్లకి మొక్కింది. డాక్టర్ రాసిచ్చిన మందు ...ు తెప్పించి ఎంతో శ్రద్ధగా వాడిం... మూడవ రోజుకి జ్వరం తగ్గి ఆ...యన లేవగలి గాడు. ఆ రెండు ...లు ఆవిడ నోటికి ముద్ద పోలేదు. ...టికి కునుకు రాలేదు. ఆవిడ పిచ్చి... ...మయింది. ''అమ్మో! ఈ రెండు ...జుల్లో ఇలా ...చిక్కిపోయావేమిటే! ...ద్దున్న నేను ...మైనా అయితే ఎలా బ...కి ఏడుస్తావే! ...'' ఆయన కళ్ళు చెమ...ర్చాయి. కంఠం జీరపో... మరి మాట పైకిరాలేదు. వెంకటరత...మ్మగారు జలజల వస్తోన్న కన్నీళ్లని పమిటకొంగు... తుడుచుకుంది.

ఆరోజు ఆయన ...నం చేసి తడి పరిచే కట్టి ...కి దింపుతున్నాడు. ఆవిడ ...రతో కింద నిలబడి జాడీ ...మతోంది.




ఘొల్లుమంది. అది విన్న వీధిలో జనం పరుగెత్తు కుంటూ వచ్చారు. ఆయన ముఖం మీద నీళ్ళు జల్లి తుడిచారు. ఆయనలో కాస్త చలనం వచ్చింది. మెల్లిగా లేవతీసి ఆయన్ని మంచం మీద పడుకోబె ట్టారు. ఎవరో పరుగెత్తికెళ్లి డాక్టర్ని తీసుకొచ్చారు.

''ఏం ఫరవాలేదండీ! ఏం పెద్ద దెబ్బలు తగల్లేదు. కాలు బెణికింది అంతే!'' అంటూ డాక్టర్ ఆయన కాలికి కట్టుకట్టాడు. చెక్కుకు పోయి రక్తం వస్తున్న చోట మందులు రాసి ఇంజక్షన్ ఇచ్చి వెళ్లిపోయాడు. ఆయన కళ్ళు తెరిచాడు. వచ్చిన వాళ్లంతా వెళ్లారు. ఆవిడ కాఫీ కలిపి ఆయన చేత మెల్లగా తాగించింది. ఆవిడ దుఃఖం ఆగలేదు. వెక్కి వెక్కి ఏడ్చింది. తను పడినందుకు కాదు. ఊరగాయలు పాడైనందుకు ఏడుస్తోం దని ఆయనకు తెలుసు. జాడీలు దింపే టప్పుడే ఆయన ఊరగాయలన్నీ బూజు పట్టాయని చూశాడు. ఆవిడను బాధపె ట్టడం ఇష్టం లేక చెప్పలేదు.

ఆ దంపతులకి ఇద్దరే సంతానం. పెద్దకొడుకు రఘురామ్ అమెరికా నాలుగేళ్ళ క్రితం వెళ్లాడు. అతనికి ఊరగాయలంటే ఇష్టం. వెళ్ళేటప్పుడు కావ లసిన ఊరగాయలన్నీ పట్టుకెళ్లాడు. ప్రతి సంవ త్సరం కొడుకు వచ్చి ఊరగాయలు పట్టుకెళతాడని ఆవిడ ఆశ. అతను మళ్లీ రానేలేదు.

''ఏమండీ! ఊరగాయలన్నీ బూజు పట్టా యండీ! అబ్బాయి డిసెంబర్‌లో వస్తే ఊరగా యలు ఎలాగండీ!'' ఆవిడ భర్తను పట్టుకుని బావురుమంది.

''వాడికి కొన్ని ఊరగాయలు కూడా ఇష్టమే. వాడికి కావలసిన ఊరగాయలన్నీ కొనిద్దాం!'' అన్నాడు ఓదార్పుగా.

''జాడీ పగిలిపోయిందండీ!'' అంది బేలగా.

''కొత్త జాడీ అంతకంటే పెద్ద సైజు కొనుక్కుందాం!'' అన్నాడు.

...రిన కోరిక

వెండితెరపై నటించే నటీనటులకి కూడా కొన్ని కోరికలుం ...వెండితెరంగంలో వీర... ...రాయి. బాలీవుడ్‌లో ...బర్‌వన్ అయిన గజగామిని మాధురీదీక్షిత్‌కి ఎప్ప ...టి మంచి పాడాలనే కోరిక ఉందట. 'హమ్ తుమ్హారే హే సనమ్' చిత్రంతో ఆమె కోరిక తీరింది. సల్మాన్‌ఖాన్, షారూక్‌ఖాన్‌లతో కలిసి నటిస్తున్న ఆ చిత్రం సూపర్‌హిట్టవుతుందని ఆమె చెబు తోంది. చూద్దాం!



...నిచ్చెన కదిలిన ...పైనుంచి ఆయన-

''నిచ్చెన పట్టుకుని ...ఏడవ్వే! లేకపోతే నేను కింద పడి ఏడుస్తానే'' ఆయ...న అరుస్తూనే ఉన్నారు.

''మీ ప్రాణానికి ...ప్రాణం అడ్డండీ! గట్టి ...గానే పట్టుకున్నా'' అ...ంటూనే ఉంది. ఆయన ...అనుకున్నంతా జరిగి...ంది. పక్కకు నిచ్చెన జారడం ఆయన జ...డీతో సహా నేల మీద పడడం జరిగిపో...యింది. జాడీ ముక్కలై ఎర్రగా ఊ...రగాయ నేలంతా పరుచ...కుంది. ఆయన నేలమీద ...పులా పడి మరి లేవలేకపో...యాడు. అంత కంగారులోను ఆవిడ జాడీల మూతలు తీసి చూసుకుంది. ...ఊరగా యంతా బూజు ప...ట్టింది. ఆవిడ గుండె జ...ారింది. కళ్ళు తిరిగి నేలపై ...పడ బోయి తమాయించు...కుంది. అప్పుడు అచేతనం...గా పడి ఉన్న భర్తను ...చూపించి

కొడుకు డిసెంబర్‌లో రావడం లేదని మాత్రం ఆయన చెప్పలేకపోయాడు. కొడుకు రావడం లేదని రాసిన ఉత్తరం ఆవిడ కంట పడకుండా దాచుకుని అప్పు డప్పుడు చదువుకుంటున్నాడు. కన్నీళ్ళు తుడుచుకుంటున్నాడు. ఆవిడ మనసుకు కాస్త ఊరట కలి గింది. వెంకటరత్నమ్మగారు కన్నీళ్ళు పమిట కొంగుతో తుడ్చు కుంది. కారే ముక్కుని తుడుచు కుంది. చిలకముక్కులా ఎర్రబడిన ఆమె ముక్కు మీద బేసరి, చెవ్వు గుత్తి చెరో వైపు తళుక్కుమన్నాయి. బుచ్చి మాత్రం బూజు పట్టిన ఊర గాయల వైపు బిత్తరపోయి చూసింది.

*